సాక్షి
బాపట్ల
గురువారం । 12 । జనవరి । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద బుధవారం 1016 క్యూసెక్కులు విడుదల చేశారు. కాలువలకు 822 క్యూసెక్కులు వదులుతున్నారు.



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 44.2300 టీఎంసీలు. ప్రాజెక్టు ఎగువ నుంచి 4200 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 4000 క్యూసెక్కులు వదులుతున్నారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్ : జిల్లా వ్యాప్తంగా బుధవారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

సీఆర్‌డీఏ విద్యుత్‌శాఖ ఎస్‌ఈగా విజయ్‌కుమార్



మంగళగిరి: సీఆర్‌డీఏ విద్యుత్ శాఖ ఎస్‌ఈగా డాక్టర్ ప్రత్తిపాటి విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు అమరావతి డివిజన్ ఈఈగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విజయ్‌కుమార్ ఉదోగోన్నతిపై సీఆర్‌డీఏ ఎస్‌ఈగా నియమితులయ్యారు. బుధవారం రాయపూడిలోని సీఆర్‌డీఏ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టగా పలువురు విద్యుత్‌శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. విజయవాడ టీపీఎస్‌ఎస్ ఈఈగా విధులు నిర్వర్తిస్తున్న టీవీ తులసీరామ్ అమరావతి ఈఈగా బుధవారం బాధ్యతలు చేపట్టగా డీఈఈ అక్కల సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

నేడు వీవీఐటీ ఆధ్వర్యంలో దర్గా టు దుర్గ కాలినడక

పెదకాకాని: జాతి సమైక్యత కోరుతూ వీవీఐటీ ఆధ్వర్యంలో దర్గా టూ దుర్గ కాలి నడక నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పెదకాకాని మండలం నంబూరు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో గురువారం స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం 5:30 గంటలకు గుంటూరు మస్తాన్ దర్గ నుంచి నడక ప్రారంభమవుతుందన్నారు. 1500 మంది విద్యార్థులతో 33 కిలోమీటర్లు మేర ఈ కాలినడక కొనసాగుతుందని తెలిపారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 576.50 అడుగుల వద్ద ఉంది. ఇది 272.9955 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకి 9,500, ఎడమకాలువకు 8,541, ఎస్ఎల్‌బీసీకి 2,400, వరద కాలువకు 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 20,761 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 20,761 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 851.70 అడుగుల వద్ద ఉంది. ఇది 83.9086 టీఎంసీలకు సమానం.

యార్డుకు 65,627 బస్తాల మిర్చి

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు బుధవారం 65,627 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 60,259 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.26,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ.28,000 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాళ్లకు రూ.13,500 నుంచి రూ.15,000 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.13,000 నుంచి రూ.20,000 వరకు ధర పలికింది.

కత్తి కడితే.. కటకటాలకే !

సంక్రాంతి అంటేనే రంగవల్లులు, పిండివంటలు, భోగిమంటలు, హరిదాసులు.. ఇలా తెలుగింటి సంస్కృతీ, సాంప్రదాయాలు గుర్తొస్తాయి. పండగ పూట సాయం సమయంలో కాస్తంత ఆటవిడుపుగా పలు ఆటలపోటీలు, పశువుల పోటీలు, కోడిపందేలు నిర్వహించడం అంతటా కనిపించేదే.. అయితే ఇదే అదనుగా గత కొన్నేళ్లుగా కోడి పందేల నెపంతో జూదం ప్రవేశించి, అనేకుల జీవితాలతో చెలగాటమాడుతోంది. బరులు ఏర్పాటు చేసి మరీ ప్రజల జేబులు కొల్లగొడుతున్న పందెం రాయుళ్లకు కళ్లెం వేసేందుకు జిల్లా పోలీసులు నడుం బిగించారు.

కోడి పందేలపై పోలీసుల ఉక్కుపాదం

- ఇప్పటికే 968 మంది బైండోవర్
- జిల్లాలో 132 పందెం కోళ్లు స్వాధీనం
- 342 మంది జూదరులు అరెస్ట్
- బరులు ధ్వంసం చేసే పనిలో పోలీసులు నిమగ్నం



బాపట్లటౌన్: సంక్రాంతి సందడికి బాపట్ల జిల్లా ముస్తాబవుతోంది. పండుగ సంబరాల్లో భాగంగా కోడిపందేలు నిర్వహించే అవకాశం ఉండటంతో పోలీసులు వీటికి అడ్డుకట్ట వేసేందుకు సన్నద్ధం అయ్యారు. హైకోర్టు ఆదేశాలతో అప్రమత్తమైన పోలీసులు ఇప్పటికే కొన్ని బరులను ధ్వంసం చేయడంతోపాటు పందేల నిర్వాహకులపై ప్రత్యేక ఫోకస్ పెట్టి బైండోవర్ కేసులు కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాల్లో మొత్తం 1276 మంది పాతనేరస్తులను గుర్తించి వారిలో ఇప్పటికే 968 మందిని బైండోవర్ చేశారు. మరో మూడు రోజుల్లో పండుగ హడావుడి ప్రారంభం కావడంతో పోలీసులు మరింత దూకుడు పెంచారు. స్టేషన్ల పరిధిలో కోడిపందేలు జరిగితే స్థానిక సీఐ, ఎస్ఐలే బాధ్యులవుతారని జిల్లా ఎస్పీ ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో కోడి పందేలు జరగకుండా పూర్తి స్థాయి నిఘా పెట్టారు.

పాత నేరస్తుల కదలికలపై నిఘా ..

జిల్లాలో గతంలో ఇదే తరహాలో కోడి పందేలు నిర్వహించేవారిని, వారికి కోళ్లు, కత్తులు సరఫరా చేసేవారిని, పందేల సమయంలో కత్తులు కట్టేవారిని 1276 మందిని గుర్తించారు. వారిలో ఇప్పటికి 968 మందిని బైండోవర్ చేశారు. మిగిలిన వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. మారుమూల గ్రామాలు మొదలుకొని పట్టణాల వరకు ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే దాడులు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 67 కేసులు నమోదుచేసి వాటిల్లో 132 పందెం కోళ్లను స్వాధీనం చేసుకొని 132 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 4,65,795 నగదుతోపాటు 69 వాహనాలను సీజ్‌చేశారు. తాజాగా బాపట్ల పట్టణంలో కోడి పందేల కోసం సిద్ధం చేస్తున్న కత్తుల తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించి 250 కోడి కత్తులను, కత్తులు తయారుచేసే యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల కళ్లు కప్పి....

ఓ వైపు పోలీసుల నిఘా కొనసాగుతున్నప్పటికీ దొడ్డిదారిన కోడి పందేల నిర్వహణకు కొందరు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం కోళ్లను సిద్ధం చేసుకుంటున్నారు. పండుగ దగ్గర పడటంతో నెమలి, కాకి, డేగ, అబ్రాసు, సీతువ, రసంగి, పర్ల, కక్కెర వంటి జాతుల కోళ్లను కొనుగోలు చేస్తున్నారు. పుంజు పౌరుషాన్ని, పోరాటే తత్వాన్ని భట్టి రూ. లక్షల్లో ధర పలుకుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే పందెం కోళ్ళకు శిక్షణ ఇస్తున్నారు.

జిల్లాలో ఇప్పటికే 968 మంది బైండోవర్..

సర్కిల్ పేరు	గుర్తించిన జూదరులు	బైండోవర్ చేసినవాళ్లు	బైండోవర్ చేయాల్సినవాళ్లు
రేపల్లెటౌన్	79	78	01
రేపల్లె రూరల్	412	298	114
చుండూరు	26	22	04
వేమూరు	261	232	29
బాపట్లటౌన్	15	14	01
బాపట్లరూరల్	174	135	39
మార్టూరు	22	22	--
సంతమాగులూరు	13	11	02
చీరాల-2టౌన్	11	11	--
చీరాలరూరల్	108	52	56
ఇంకొల్లు	9	8	01
అద్దంకిరూరల్	49	49	--
అద్దంకి టౌన్	94	35	59
చీరాల-1 టౌన్	3	1	02
మొత్తం	1276	968	308

సాంప్రదాయ క్రీడలతో పండుగ జరుపుకోవాలి



సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి. జిల్లాలో కోడిపందేలు, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు. ఇప్పటికే 968 మందిని బైండోవర్ చేశాం. మిగిలిన వారిని త్వరలోనే బైండోవర్ చేస్తాం. కోడిపందేల కోసం కత్తులు సిద్ధం చేసేవారిపై నిఘా ఉంది. సాంప్రదాయ క్రీడలతో పండుగను జరుపుకోవాలి.

– జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

హంతకుడికి జీవిత ఖైదు

మార్టూరు: అనుమానంతో కట్టుకున్న భార్యనే కడతేర్చిన భర్తకు బుధవారం ఒంగోలు కోర్టులో న్యాయమూర్తి జీవిత ఖైదుతో పాటు రూ. 2 వేల జరిమానా విధించారు. ఎస్ఐ రవీంద్రా రెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తాటివారిపాలెం గ్రామానికి చెందిన మెదబలిమి కోటమ్మను మద్దిపాడు మండలం లింగంగుంట గ్రామానికి చెందిన ప్రేమసాగర్‌తో 2011లో ద్వితీయ వివాహం జరిపించారు. అదే సంవత్సరం జూన్ 15 ఉదయం 8 సమయంలో ప్రేమ సాగర్ తాటి వారి పాలెంలోని తన భార్య పుట్టింట్లో అనుమానంతో హత్య చేశాడు. విచారణలో ప్రేమ సాగర్‌పై హత్యా నేరం రుజువు కావటంతో ఒంగోలు అడిషనల్ జూనియర్ కోర్టు జడ్జి డి. అమ్మని రాజు బుధవారం తీర్పు చెబుతూ నిందితుడికి యావజ్జీవ శిక్షతో పాటు రూ. 2 వేలు జరిమానా విధించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేందుకు కృషి చేసిన పోలీసులను బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

డీఈఓ పి.శైలజ

గుంటూరుఎడ్యుకేషన్: జిల్లాలో అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలకు ప్రభుత్వం ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించిన దృష్ట్యా విద్యార్థులకు ఎటువంటి తరగతులు నిర్వహించరాదని డీఈఓ పి.శైలజ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై ఉప విద్యాశాఖాధికారులు, ఎంఈవోలు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజల మనసు తెలుసుకుని పాలన

- శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు
- 27,759 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.66,96,848 జమ

బాపట్ల: ప్రజల మనస్సు తెలుసుకొని, వారి అవసరాలకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. జగనన్న తోడు, ఆరో విడత వడ్డీ రాయితీ నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి బుధవారం ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ సందర్భంగా స్థానిక స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యే కోన రఘుపతి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు లబ్ధిదారులకు నమూనా చెక్కు అందజేశారు. ఉమ్మారెడ్డి మాట్లాడుతూ కుల, మత భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అంద చేస్తున్నారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటుచేసి ప్రజలకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఇతర రాష్ట్రాలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకంగా నిలిచిందన్నారు. చిన్నారుల భవిష్యత్తును తీర్చి దిద్దడానికి విద్యారంగానికి ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో 98 శాతం హామీలను నెరవేర్చారని చెప్పారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ మహిళలు ఆత్మగౌరవంతో జీవించేలా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళల జీవితాల్లో వెలుగులు నింపడానికి జగనన్న తోడు పథకాన్ని సమర్థంగా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ పేద మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించడానికి రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. వడ్డీ వ్యాపారుల ఊబిలో నుంచి చిరువ్యాపారులను ఆదుకునేలా జగనన్న తోడు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ జగనన్న తోడు పథకం కింద బాపట్ల జిల్లాలో 27,759 మంది మహిళలకు రూ. 66,96,848 వడ్డీ రాయితీ నగదు విడుదలైందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బి.అర్జునరావు, ఎల్‌డీఎం కృష్ణానాయక్, డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు నమూనా చెక్కు అందజేస్తున్న శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యే కోన రఘుపతి, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

బాల్యవివాహాలు జరగకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

బాపట్లఅర్బన్: పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ స్పందన సమావేశం హాలులో జిల్లా కలెక్టర్ నాడు-నేడు కార్యక్రమం కింద జరుగుతున్న కార్యక్రమాలపై విద్యాశాఖ అధికారులు, సర్వ శిక్ష అభియాన్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 610 మంది బడి ఈడు పిల్లలు బయట ఉన్నారన్నారు. జిల్లాలో మండల విద్యాశాఖ అధికారులు బడి మానివేసిన పిల్లలు ఎక్కడ ఉన్నారనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా 7,8 తరగతుల ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు చేసుకున్న పిల్లలను గుర్తించి వారిని గురుకుల పాఠశాలలో చేర్పించాలన్నారు. జిల్లాలో నాడు-నేడు కార్యక్రమం కింద 543 పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

నాడు-నేడు పనులు చేయడానికి ప్రభుత్వం రూ.38 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.35 కోట్లు ఖర్చు చేసినట్లు నివేదికలు ఇచ్చారన్నారు. పనులు పూర్తిచేసి మిగిలిన రూ.మూడు కోట్ల నిధులు ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. నాడు-నేడు కార్యక్రమం కింద పూర్తిచేసిన పనులు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ శ్రీనివాస్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్‌ఈ విద్యాసాగర్, ఎస్ఎస్ఏ ఈఈ సదాశివరావు, మండల విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఆదుకున్న ప్రాణదాతలు

- రాత్రి 10 నుంచి ఉదయం 5 గంటల వరకు 108 సిబ్బంది అలుపెరగని సేవ
- ఐదుగురు బాధితులను మూడుసార్లు గుంటూరు తరలింపు

మార్టూరు: దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మానస పుత్రిక 108 వాహన సిబ్బంది మంగళవారం రాత్రి 10 నుంచి బుధవారం ఉదయం 5 గంటల్లోపు ఐదుగురు బాధితులను మూడుసార్లు గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి ఆయన ఆశయాలను సజీవంగా ఉంచారు. 108 సిబ్బంది నాగేశ్వరమ్మ, లింగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం బలికురవలో ద్విచక్రవాహనంపై నుంచి పడి గాయపడిన కోటేశ్వరమ్మను 108 సిబ్బంది మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి వెళ్లిపోయారు. బాధితరాలి కాలికి తీవ్ర గాయాలు కావడంతో రాత్రి 10 గంటల సమయంలో స్థానిక 108 సిబ్బంది ఆమెను గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. మార్టూరు ఆసుపత్రిలోకి పూర్తిగా వాహనం రాక మునుపే 12 గంటల సమయంలో రాజుపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ఎడ్లు చనిపోయి, ముగ్గురు గాయపడ్డారంటూ స్థానికులు ఫోన్ చేశారు. వెంటనే వాహనం ఆపకుండానే వెనుదిరిగిన సిబ్బంది క్షతగాత్రులు ముగ్గురిని గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో దించారు. అనంతరం స్థానిక గొట్టిపాటి హనుమంతరావు కాలనీలో వివాహిత ఉప్పుటూరు పార్వతి పెట్రోలు పోసుకొని నిప్పంటించుకోగా 4 గంటల సమయంలో మార్టూరు చేరుకున్న 108 సిబ్బందికి ఫోన్ చేశారు. వెంటనే ఆమెకు ప్రథమ చేసుకుంటూ గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న బాధితులు, వారి కుటుంబసభ్యులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వారి అభినందనలతో రాత్రింతా పడిన కష్టాన్ని, నిద్ర లేమిని మరచిపోయామని నాగేశ్వరమ్మ, లింగరాజులు ఆనందంతో తెలిపారు.



క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న నాగేశ్వరమ్మ

సంక్రాంతి.. దోపిడీ

- ప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్
- ఆన్‌లైన్‌లో రెండు రకాల టికెట్ రేట్లు
- మాన్యువల్ అయితే.. మరింత దోపిడీ
- మామూళ్ల మత్తులో ఆర్టీఓ కార్యాలయ అధికారులు
- సమావేశాలతో సరిపెడుతున్న వైనం
- నిబంధనలు విస్మరించి ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిలుపుదల

పట్నంబజారు(గుంటూరుఈస్ట్): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గుంటూరు జిల్లాలోని ప్రైవేట్ ట్రావెల్స్ అడ్డుఅదుపూ లేకుండా దోచుకుంటున్నాయి. నిబంధనలను యథేచ్ఛగా అతిక్రమిస్తున్నారు. గుంటూరు జిల్లాలో సుమారు 150 వరకు ప్రైవేట్ ట్రావెల్స్ ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైతోపాటు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు తరలివస్తున్నారు. ఏపీఎస్ఆర్టీసీ ధరలకు అనుగుణంగానే టికెట్ ధరలు ఉండాలనే రవాణాశాఖ అధికారుల సూచనలను ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఖాతరు చేయని పరిస్థితులు కనపడుతున్నాయి.

బుక్ చేస్తే.. మరో ధర

ప్రైవేట్ ట్రావెల్స్‌లో టికెట్లు బుక్ చేసుకునేందుకు అనేక రకాల యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆ యాప్‌లు ఓపెన్ చేయగానే ఒక ధర.. అన్ని ఆప్షన్స్ పూర్తి చేసిన తర్వాత బుక్ చేసుకునే సమయానికి మరో ధర వస్తోంది. మంగళగిరికి చెందిన ఓ విద్యార్థిని పండుగ నిమిత్తం బెంగళూరు నుంచి సొంత ఊరికి వచ్చేందుకు టికెట్ బుక్ చేసుకుంది. ముందు టికెట్ ధర రూ 1700 చూపించిన క్రమంలో బుక్ చేసే సరికి రూ.2400 అయింది. ఇంచుమించుగా యాప్‌ల్లో ఇదే పరిస్థితి కనపడుతోందని చెబుతున్నారు. ఆన్‌లైన్‌లోనే ఇదే విధంగా వ్యవహరిస్తే.. సాధారణంగా ఒక కార్యాలయానికి వెళ్లి టికెట్ బుక్ చేసుకునే వారి పరిస్థితి ఇక చెప్పాల్సిన పనిలేదు.




ఓ ప్రైవేట్ ట్రావెల్స్ కార్యాలయం వద్ద ప్రయాణికులు

ఆర్టీఓ అధికారులు సూచించిన ధరల కంటే అధికంగా దోచుకుంటున్నారు.

సమావేశాలకే పరిమితం

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు చేపట్టాల్సిన ఆర్టీఓ అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు. అధిక ధరలతో ప్రయాణికులను దోపిడీ చేస్తున్నా.. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తనిఖీలు చేస్తున్నామని పేరుకే తప్ప.. ఎక్కడా పట్టించుకున్న పాపాన పోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మోటార్ వెహికల్ నిబంధనల ప్రకారం ఆర్టీసీ బస్టాండ్‌కు రెండు కిలోమీటర్ల లోపు ప్రైవేట్ బస్సులు ఉండకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ ఆర్టీఓ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారనే వాదనలు లేకపోలేదు. మంగళవారం ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులతో సమావేశం నిర్వహించి అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని డీటీసీ హెచ్చరించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద సాయంత్రం సమయంలో ప్రైవేట్ బస్సుల వలన ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్నప్పటికీ కనీసం ట్రాఫిక్ పోలీసులు స్పందించకపోవటం గమనార్హం.



ఒకే టికెట్‌లో రెండు రకాల రేట్లు చూపిస్తున్న పరిస్థితి

ధరల వివరాలు ఇలా...

ఏపీఎస్ఆర్టీసీ టికెట్ ధరలకు అనుగుణంగా ప్రైవేట్ ట్రావెల్స్ ధరలు ఉండాలనే నిబంధనలు ఉన్నాయి.

గుంటూరు నుంచి హైదరాబాద్‌కు

	(ఆర్టీసీ)	ప్రైవేట్ ట్రావెల్స్
నాన్ ఏసీ	రూ.500	రూ.900
ఇంద్ర	రూ.670	ఏసీ రూ.1500పైగా
అమరావతి	రూ.940	స్లీపర్ రూ.2000

బెంగళూరుకు

ఏసీ రూ.1450	రూ.2500 నుంచి రూ.3వేలు

చెన్నై

నాన్ ఏసీ రూ.700	--
ఏసీ రూ.950	రూ.1500


తనిఖీలు నిర్వహిస్తున్నాం



జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నాం. మంగళగిరి టోల్ ప్లాజా, పేరేచర్ల మరిన్ని ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నాం, వాటిని మరింత ముమ్మరం చేస్తాం. స్పెషల్ డ్రైవ్ చేపట్టి అధిక ధరలకు టికెట్ విక్రయాలు లేకుండా చేస్తాం. ప్రయాణికులు సైతం అధిక ధరలు డిమాండ్ చేస్తే మా దృష్టికి తీసుకుని రావాలని కోరుతున్నాం.

– షేక్ కరీం, డీటీసీ

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో బుధవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1,600, గరిష్ట ధర రూ.2,100, మోడల్ ధర రూ.1,900 వరకు పలికింది.



డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు పరీక్ష రేపు

బాపట్ల అర్బన్: బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజనం పథకం కింద డేటా అనలిస్ట్ పోస్టుకు డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు కంప్యూటర్ టెస్టు నిర్వహించనున్నట్లు డీఈఓ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఔట్‌సోర్సింగ్‌పై తీసుకుంటున్న ఈ పోస్టుకు దరఖాస్తు చేసిన వారికి చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 13వ తేదీన కంప్యూటర్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన వారు ఉదయం 9గంటలకు హాజరుకావాలని కోరారు.

అనారోగ్యంతోనే వృద్ధ జంట మృతి

అద్దంకి: పట్టణంలోని గొరకాయపాలెంలో ఇటీవల పురుగు మందు తాగి మృతి చెందిన వృద్ధ జంట పింఛన్ కోసం కాదని, అనారోగ్య కారణాలతో మృతిచెందారని మునిసిపల్ కమిషనర్ టి.రవికుమార్ బుధవారం తెలిపారు. పట్టణంలోని గొరకాయపాలేనికి చెందిన కట్టా మునలయ్య, వెంకాయమ్మ దంపతులు ఇటీవల పురుగు మందు తాగి మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పొదుపు మహిళల యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో డాక్టరు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టరు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

బాపట్ల: మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వివిధ పథకాల కింద పొదుపు మహిళలకు యూనిట్ల పంపిణీ కార్యక్రమం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టరు ఉమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వారికి ప్రయోజనం కలిగించే పథకాలనే ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంచి పాలన చేస్తున్నారని వివరించారు. జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌ను చక్కదిద్దుకోవాలని సూచించారు. అనంతరం బడుగు వికాసం పథకం కింద 29 యూనిట్లు, పీఎంఈజీపీ కింద 95 యూనిట్లు, పీఎంఎఫ్ఎంఈ కింద మరో 20 యూనిట్లు అందజేశారు. ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎమ్మెల్సీ పోతుల సునీత హాజరయ్యారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బి.అర్జునరావు, పరిశ్రమల శాఖ జీఎం మదన్ మోహన్, గ్రామీణ ఖాదీ బోర్డు అధికారి రమేష్, ఎల్‌డీఎం కృష్ణానాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రుణం తీర్చుకోలేనిది



ప్రభుత్వం బడుగు, బలహీనులకు అందిస్తున్న సాయం ఎప్పటికి మరిచిపోలేనిది. పేదలకు ప్రభుత్వ రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. నేను కుట్టు మిషన్‌తో జీవితాన్ని కొనసాగించటంతో పాటు కొంతమందికి ఉపాధి కల్పించాను.

–రాజ్యలక్ష్మి, భట్టిప్రోలు మండలం

మహిళాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు



మహిళలు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు ఇచ్చిప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మహిళా స్వావలంబన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూపుతున్న చొరవ మరిచిపోలేనిది. ప్రభుత్వ పథకాలతో పాటు రుణాలు అందించటం ఎప్పటికి మరిచిపోలేం.

– సామ్రాజ్యం, చీరాల

పోలురాధ ఎడ్ల పోటీలు ప్రారంభం



అన్నంభొట్లవారిపాలెంలో పోలురాధ ఎడ్లపోటీలను ప్రారంభిస్తున్న గొట్టిపాటి భరత్

పర్చూరు: మండల పరిధిలోని అన్నంభొట్లవారిపాలెంలో జాతీయ స్థాయి బండ లాగు ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో భాగంగా బుధవారం సాయంత్రం జూనియర్స్ పోలురాధ ఎడ్లపోటీలను వైఎస్సార్ సీపీ గురజాల నియోజకవర్గ పరిశీలకులు గొట్టిపాటి భరత్ లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా అన్నంభొట్లవారిపాలెంలో జాతీయ స్థాయి ఎడ్లపోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. 11, 12వ తేదీల్లో పోలురాధ ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాత చీరాలకు చెందిన ఎస్ఎస్.వి.బుల్స్ ఎడ్ల జత నిర్ణీత సమయంలో 2126 అడుగుల దూరం లాగాయి. ఇదే విధంగా బాపట్ల జిల్లా, పోతురాజుకొత్తపాలేనికి చెందిన కావూరి చిన అంకిరెడ్డి ఎడ్ల జత 2119 అడుగుల దూరం లాగాయి. ఇదే జిల్లా వేటపాలేనికి చెందిన దేవరపల్లి సాయిభార్గవ్‌రెడ్డి ఎడ్లజత 2098 అడుగుల దూరం లాగాయి. కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, కొత్తమాజేరుకు చెందిన కోటయ్య మెమోరియల్ తుమ్మల ఝాన్సీ ఎడ్లజత 2096 అడుగుల దూరం లాగాయి. రాత్రి సమయంలో కూడా పోటీలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు జూనియర్స్ పోలురాధ విభాగంలో 19 జతలు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఫ్లడ్‌లైట్ల కాంతుల్లో నిర్వహిస్తున్న ఈ ఎడ్ల పోటీలను తిలకించడానికి రైతులు, పశుపోషకులు భారీగా హాజరయ్యారు. గురువారం సాయంత్రం సీనియర్స్ పోలురాధ విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు భాస్కరరావు తెలిపారు.

నిప్పంటించుకుని వివాహిత ఆత్మహత్యా యత్నం

మార్టూరు: ఓ వివాహిత పెట్రోలు పోసుకొని నిప్పు అంటించుకొని తీవ్ర గాయాలపాలైన ఘటన మండల కేంద్రం మార్టూరులోని గొట్టిపాటి హనుమంతరావు కాలనీలో బుధవారం జరిగింది.
వివరాలు.. కాలనీకి చెందిన ఉప్పుటూరి పార్వతికి మానసిక పరిస్థితి బాగాలేకపోవడంతో కుమార్తెతో కలసి తల్లిదండ్రుల వద్ద నివసిస్తోంది. ఈ క్రమంలో ఉదయం పార్వతి తన ఇంటిలో ఉన్న పెట్రోలు ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకుంది. ఆమె కేకలు గమనించిన బంధువులు మంటలార్పి 108కు ఫోన్ చేశారు. 90 శాతం శరీరం కాలిపోయి గాయాలతో ఉన్న పార్వతిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మేధో పెంపుదలకు ఇంక్యుబేషన్ సెంటర్లు దోహదం

వీసీ ఆచార్య పి.రాజశేఖర్



ఎంఓయూ పత్రాలు అందుకుంటున్న వీసీ ఆచార్య పి.రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ

ఏఎన్‌యూ: మేధ, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇంక్యుబేషన్ సెంటర్లు దోహదం చేస్తాయని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. జెస్పిడ్ క్రైయో టెక్నాలజీ, ట్రీ–డీ హబ్స్ సంస్థలతో కలిసి ఏఎన్‌యూలో ఏర్పాటు చేసిన రెండు ఇంక్యుబేషన్ సెంటర్లను బుధవారం వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇంక్యుబేషన్ సెంటర్లు ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిజ్ఞానాన్ని, నూతన అంశాలను ఈ ఇంక్యుబేషన్ సెంటర్ల ద్వారా విద్యార్థులు పొందవచ్చని తెలిపారు. ఆయా రంగాలలో నిపుణుల సలహాలు సూచనలు పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. డాక్టర్ వైఎస్సార్ ఏఎన్‌యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్ధయ్య మాట్లాడుతూ జెస్పిడ్ క్రైయో టెక్నాలజీ సంస్థతో కలిసి ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా క్రయోజనిక్, ఏవియేషన్, న్యూక్లియర్, హైడ్రోజన్, నాచురల్ గ్యాస్, మెరైన్, ఆక్సిజన్, ఫార్మాస్యూటికల్ రంగాలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ అందిస్తామన్నారు. ట్రీ–డీ హబ్స్ సంస్థతో కలిసి ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ ఇస్తారన్నారు. జెస్పిడ్ క్రైయో టెక్నాలజీ సంస్థ ద్వారా అందించే సేవలతో కూడిన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ను ఆ సంస్థ ఎండీ నూతక్కి వినోద్ కుమార్, ట్రీ–డీ హబ్స్ సంస్థ ద్వారా అందిచే పరిజ్ఞానానికి సంబంధించిన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ను ఆ సంస్థ ఎండీ కె.సాయి కృష్ణఅనురూప్ సమర్పించారు. రెండు సంస్థలు వేర్వేరుగా ఏఎన్‌యూతో అవగాహనా ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకున్నాయి. ఎంఓయూ పత్రాలపై యూనివర్సిటీ అధికారులు, ఆ సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ తౌసీఫ్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా మణి

గుంటూరు ఎడ్యుకేషన్: విశ్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సీవీఎస్ మణి (పల్నాడు), ప్రధాన కార్యదర్శిగా బి.కాశీ విశ్వేశ్వరరావు (అనకాపల్లి) ఎన్నికయ్యారు. గుంటూరులోని జెడ్పీహాల్లో మంగళవారం జరిగిన రాష్ట్ర సంఘ సమావేశంలో భాగంగా రాష్ట్రశాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సీవీఎస్ మణి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా కె. సుధాకరరెడ్డి, కేవీవీపీ సత్యనారాయణ, ఎం.భారతిలక్ష్మి, ఆర్థిక కార్యదర్శిగా ఎస్‌ఏపీసీ విద్యాసాగర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎ.సత్యనారాయణరెడ్డి, ఐ.గోపాల్‌రెడ్డి, పి.కస్తూరిబాయి, ఆర్.రామకొండలరావుతో పాటు ఐదుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులుగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఎన్నికల అధికారిగా విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.నాగరాజు వ్యవహరించారు.

నాక్ దిశగా అంబేడ్కర్ యూనివర్సిటీ

ఇన్‌చార్జి డైరెక్టర్ ఎల్‌వీకే రెడ్డి వెల్లడి

చీరాల టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నాక్ అక్రెడిటేషన్ సాధించే దిశగా అడుగులు వేస్తోందని అంబేడ్కర్ యూనివర్సిటీ సహాయ సేవా విభాగం ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం చీరాల వచ్చిన ఆయన స్థానిక వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ నలభై ఏళ్లుగా ఐదులక్షల మందికి యూనివర్సిటీ డిగ్రీలు అందించిందన్నారు. యూనివర్సిటీ అందించే సేవలపై నాక్ అభిప్రాయాలను సేకరిస్తుందని చెప్పారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో బీఈడీ కోర్సును అందించేందుకు యూనివర్సిటీ అనుమతి పొందిందన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఒక్కో రాష్ట్రానికి ఐదు వందల సీట్ల చొప్పున బీఈడీ కోర్సులకు సీట్లు కేటాయిస్తున్నారన్నారు. నూతన డిప్లమో కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని చెప్పారు. డిగ్రీ మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని విజయకృష్ణారెడ్డి తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈనెల 18వ తేదీ లోగా పరీక్ష ఫీజులు చెల్లించాలని నాలుగురోజుల ముందు నుంచి హాల్ టికెట్లు యూనివర్సిటీ పోర్టల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో రెండు పందెం ఎడ్లు మృతి

మార్టూరు: స్థానిక జాతీయ రహదారిపై చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. అయితే అదే వాహనంలో తరలిస్తున్న రెండు పందెం ఎడ్లు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటన మార్టూరులో సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు, 108 సిబ్బంది నాగేశ్వరమ్మ తెలిపిన వివరాలు. కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన మర్రిబోయిన మస్తాన్‌రావు, పాపారావు అన్నదమ్ములు. వీరు చాలా కాలంగా పందెం ఎడ్లను పోషిస్తూ పందేల్లో పాల్గొంటున్నారు. ఈక్రమంలో కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన ఎస్.తేజకు చెందిన టాటా ఎస్ వాహనంలో బుధవారం కృష్ణా జిల్లా కైకలూరులో నిర్వహించిన ఎడ్ల పరుగు పందెంలో పాల్గొని బహుమతులు పొందారు. తిరిగి పమిడిపాడు బయలుదేరిన వీరి వాహనం, రాజుపాలెం జంక్షన్ దాటి మార్టూరు వస్తుండగా అదుపు తప్పి ముందు వెళుతున్న వాహనాన్ని ఢీ కొట్టిన అనంతరం డివైడర్‌ను కూడా బలంగా ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు వెనుక ఉన్న రెండు ఎడ్లు మృతి చెందాయి. మస్తాన్‌రావుకు కుడి కాలు రెండు చోట్ల విరిగింది. డ్రైవర్ తేజ నుదుటికి తీవ్ర గాయం కాగా క్యాబిన్‌లో ఇరుక్కుపోయి కేకలు వేస్తుండటంతో స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేసి ట్రాక్టర్ సాయంతో క్యాబిన్‌లో ఉన్న తేజను అతికష్టం మీద వెలుపలికి రప్పించారు. తేలికపాటి గాయాలతో బయటపడిన పాపారావు 108 సిబ్బంది వైద్యచికిత్స అందించారు. క్షతగాత్రులను గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జీజీహెచ్ అభివృద్ధికి ఎల్లప్పుడూ చేయూత

ఎన్నారై వైద్యుడు డాక్టర్ పాదిల ప్రసాద్



గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని గుంటూరు వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థి, అమెరికాలో స్థిరపడి గుంటూరు జీజీహెచ్ పాదిల ప్రసాద్ భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు విరాళం అందజేసినట్లు డాక్టర్ పాదిల ప్రసాద్ అన్నారు. బుధవారం జీజీహెచ్‌లోని డాక్టర్ పాదిల ప్రసాద్ బ్లాక్, నాట్కో క్యాన్సర్ సెంటర్, నిర్మాణ పనులు జరుగుతున్న మాతా శిశు సంరక్షణ కేంద్రాలను ఆయన పరిశీలించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రానికి విరాళం అందజేసిన డాక్టర్ పాదిల ప్రసాద్ త్వరలో జింఖానా పాదిల ప్రసాద్ భవనంపై అంతస్తు నిర్మించేందుకు సైతం తనవంతు సహాయం అందిస్తానన్నారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య విభాగానికి పలు వైద్య పరికరాలు ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి డాక్టర్ పాదిల ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

సాక్షి Smart Economic Display Advertisement Feature



వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు

ఆర్.సి.నెం.299/2023 టెండరు నోటీసు తేది: 11-01-2023

వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు వారు మార్కెట్ యార్డు, గుంటూరు నందు ఆరు నెలల కాలమునకు కార్యాలయము ప్రక్కన గల షోవా కోస్కి ఒంటి నిర్వహణ, కార్యాలయము అవసరార్థము స్టేషనరీ, ఎలక్ట్రికల్ కొనుగోలు, సరఫరా మరియు రైతులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకము ఏర్పాటు కొరకు టెండర్లు పిలువబడినవి.

టెండరు షెడ్యూలు ఇచ్చుతేది : ది. 17 01 2023 నుండి ది. 21 01 2023 సాయంత్రము గం॥ 5.00 వరకు

టెండరు దాఖలు తేది: ది. 23-01-2023 సోమవారము ఉదయము గం॥ 10.30 నుండి మధ్యాహ్నము గం 1.00 వరకు

టెండరు తెరచు తేది : ది. 23 01 2023 సోమవారము మధ్యాహ్నము గం॥ 3.00లకు

ఇతర వివరములకు మరియు టెండరు షెడ్యూల్సుకు కార్యాలయము పనివేళలలో సంప్రదించవలెను.

సం/- అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు.
సం/- ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు.

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED

(A State Government Undertaking)

Regd.Office: Dist Civil Supplies managers office, Bapatla. AP HRDA Compound, Bapatla-522101

Lr.No.P.Admn/56(12)/Recruitment-I/2023/CSC-4 Dt.11.01.2023.

NOTIFICATION

Applications are invited from the interested and eligible local/non local candidates for recruitment of One(I) Accountant Grade III on contract basis for a period of (1) year in APSCSCL to work at the District Office, APSCSCL Bapatla through District Selection Committee headed by the Joint Collector & EOED. The vacancies are as detailed here under.

The requisite qualification and the monthly remuneration details are as follows.

SL no	Category of Post	No of posts to be recruited	Desired Qualification	Monthly Remuneration
1	Accountant Grade III	One(1)	i) CA/CMA Semi Qualified i.e., Inter Passed ii) Computer Skills	Rs.30,000/-

Maximum Age Limit. 35 years for General category and 40 years for BC/SC/ST.

The interested candidates can apply by sending their applications to mentioned mail id (dmbapatla9@gmail.com) and the last date for receipt of applications through self/e-mail/Post is 20.01.2023 upto 5 PM. The details of selection criteria for selection of candidates and time lines are available on the website www.apscsc.gov.in.

Sd/-
JOINT COLLECTOR & EOED, APSCSCL, BAPATLA.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ ఆంధ్రా, SV యూనివర్శిటీ నుండి ఇంటర్ పాసైనవారు 3సం॥రాల BSc, BCom, BA డిగ్రీలనుపొందుటకై సంప్ర॥ శ్రీ సత్యసూర్య కాలేజ్ 4/18, బ్రాడీపేట, గుంటూరు 9346446079

■ 10th, ఇంటర్(1సం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145999

REAL ESTATE

HOUSE FOR SALE

■ గుంటూరు నల్లపాడురోడ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో పడమర ఫేసింగ్ 37×77 కొలతలు గల 316 చ॥గ॥లలోని ఇల్లు(H.No.HIG 111) అమ్మబడును. 8440247076

TOLET

■ తెనాలి చెంచుపేటలో 4000Sft స్పేస్ ఉన్న బిల్డింగ్ బ్యాంకులకు, వ్యాపార సంస్థలకు, ప్లేస్కూల్స్‌కు, షోరూమ్స్‌కు, ఆఫీసులకు, అద్దెకు ఇవ్వబడును. వెంటనే సంప్ర॥ 8885488888

SERVICES

■ We Create High Quality Websites for your business requirments. Classified, E-Commerce, News, Etc. at 999/- only 6302252056

BUSINESS OFFER

■ పేపర్ ప్లేట్ & LED యంత్రాలను వ్యవస్థాపించి, ప్రతి నెల ఎక్కువ ఆదాయాన్ని సంపాదించండి. ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 7217656207, 9717434570

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ దర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ 96590 57777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 91699 22299

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 90009 92521

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. 76508 91999

WANTED

■ ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు వార్డు బాయ్స్ డ్రైవింగ్ తెలిసిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8297528440, 8309062183

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ ఇంట్లోపని, వంట మరియు ఇల్లు అంతా చూసుకొనుటకు 40సం॥లోపు ఆడమనిషి గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లో ఉ॥ 9 - సా॥ 7:30 వరకు పనిచేయుటకు కావలెను. అవసరమైతే వసతి కల్పించబడును. 9989995095

■ హాస్టల్ ఇంచార్జ్‌లు, క్లాసు ఇంచార్జ్‌లుగా వర్క్ చేయుటకు పురుషులు కావలెను. జీతం: 10,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. మరియు ఉచిత భోజనం, వసతి కల్పించబడును. విద్యార్హతలు: ఇంటర్, డిగ్రీ, వయస్సు: 23+, ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించగలరు. మాస్టర్ మైండ్స్, 3/11, బ్రాడీపేట, గుంటూరు. సెల్: 91000 24059

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్&ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను.P/T సెకండ్ ఇన్‌కమ్ ఆప్షన్, జీ: 5-30 వేలు +ఇన్సెంటివ్+ టీఏ బిల్లింగ్ మాత్రమే. 9949839400

■ గుంటూరులోని కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలెను. హౌసింగ్ కన్‌స్ట్రక్షన్‌లో అనుభవమున్న సూపర్ వైజర్ & సైట్ ఇంజనీర్ కావలెను 9248199399, 9246485998

■ ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీలలో 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉన్న వారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. టెస్ట్ ఆఫీసు వర్క్. 9963255441

■ వడ్డేశ్వరం, తాడేపల్లిలోని ప్రముఖ యూనివర్సిటీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్‌ఫ్రీ. జీ:11500 PF+ESI 6304289551, 8554081057, 9100097782, 9100096930

■ శ్రీ వెంకటేశ్వర కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు ఫ్రెషర్ ఫీమేల్ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 25, అర్హత:ఇంటర్, డిగ్రీ, జీతం: 10-12వేలు, బ్రాడీపేట, 4/13, గుంటూరు. 9494024234

■ నాగసాయి పెయింట్ షోరూమ్ నందు పని చేయుటకు హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం + రూమ్ వసతి కలదు. సంప్ర॥ XXXషాప్ కంపెనీ ఎదురు, గోరంట్ల, గుంటూరు 9440715763

■ జనతా మెడికల్ కార్పొరేషన్ నందు పనిచేయుటకు Male / Female Staff కావలెను.జీతం:15000-20000.సంప్ర 9059309258, 9440282127

■ గుంటూరు లాలాపేటలోని ప్రముఖ క్లాత్ గాడోన్ నందు వర్క్ చేయుటకు లేడీ అకౌంటెంట్ కావలెను. ట్యాలీ + కంప్యూటర్ అనుభవం తప్పనిసరి 9885179687

■ తెనాలి RTC బస్టాండ్‌లోని KSR సైకిల్ స్టాండ్ నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. చదవటం వ్రాయటం తెలిసి ఉండవలెను. జీతం 10 వేలు. 9848099630

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో 4సం॥ Tallyలో Accounts అనుభవం గల అకౌంటెంట్ కావలెను. జీతం అనుభవంను బట్టి ఇవ్వబడును. 8977244736, 9490157852

■ గుంటూరు, కృష్ణాజిల్లాల లోని శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. చదువు అవసరం లేదు.జీతం:13000-18000. రూం+భోజనం ఫ్రీ 6309095202, 7337313353

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి. 81068 29325.

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97034 67843
97030 13015
92904 02000

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

HDFC BANK We understand your world

హెడ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబాయి, మహారాష్ట్ర-400013
రీజనల్ ఆఫీస్ : డోర్.నెం.50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత SBH ఎదురుగా, విశాఖపట్నం-530013.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు అమ్మకం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6) నిబంధనలతో చదవబడు బ్యాంక్‌కు తనఖా పెట్టిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తి (రూల్ 9(1) ని చూడండి) అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తము వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తము రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లి., అధీకృత అధికారిచే తేది.19.03.2018 న లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న బ్యాంకుకు తనఖా పెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికపై తేది.18.02.2023 న విక్రయించబడునని హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి., వారు యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారు(లు) యొక్క రిజర్వు ధర మరియు ధరావత్తు వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి. దిగువ పేర్కొన్న ఆస్తుల విక్రయం వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఇ-వేలం నిర్వహించబడుతుంది.

స్థిరాస్తి వివరాలు / ఖాతా / మొత్తం బకాయి / ధరావతు మొదలగు వివరములు

బ్రాంచి & ఖాతా పేరు : మెస్సర్స్ హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి, గుంటూరు
మెస్సర్స్ దివ్య ట్రేడర్స్

ఋణగ్రహీత & హామీదారు(లు) / తనఖాదారు(లు) పేర్లు :

1) మెస్సర్స్ దివ్య ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ రవి చంద్రయ్య, డి.నెం.64-3, మహాలక్ష్మీపురం, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్.
2) శ్రీ రవి చంద్రయ్య, తండ్రి. వెంకట నారాయణ, ఫ్లాట్ నెం.206, బృందావన్ ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, రోజ్ బ్లాక్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003.
3) శ్రీమతి రవి ఆదిలక్ష్మి, భర్త. రవి చంద్రయ్య, ఫ్లాట్ నెం.206, బృందావన్ ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, రోజ్ బ్లాక్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003.

రికవరీ కొరకు డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : మెస్సర్స్ దివ్య ట్రేడర్స్ లోన్ ఖాతా యొక్క డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.20.03.2017 నాటికి రూ. 2,23,76,826.33 పై (అక్షరాల రెండు కోట్ల ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై ఆరు రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే)

అధీకృత అధికారి యొక్క పేరు / ఫోన్ నెం./ఇ-మెయిల్ ఐ.డి : శ్రీ అనంత్ గేదెల / ఫోన్ : 73311 88642 / ఇ-మెయిల్ : anand.gedela@hdfcbank.com

స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం
గుంటూరు-522003, ఏటుకూరు రోడ్డు, "బృందావన్ ఎన్‌క్లేవ్" లోని రోజ్ బ్లాక్, మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.6, డి.నెం.19-08-30, టి.ఎస్.నెం.691, 692, 693, 694 & 695 లోని 1500 చ॥అ॥లు లేదా 75 చ॥గ॥లు లేదా 62.70 చ॥మీ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన ఆస్తి శ్రీ రవి చంద్రయ్య గారికి చెందినది. (దస్తావేజు నెం.10388/2007) హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై	రూ.60,00,000/- (అక్షరాల అరవై లక్షల రూపాయలు మాత్రమే)	రూ.60,000/- (అక్షరాల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది & సమయం : 18.02.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 5 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

బిడ్స్ సమర్పించుటకు ఆఖరి తేది : 16.02.2023, సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ కొరకు తేది మరియు సమయం : 08.02.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల లోపు

నియమ & నిబంధనలు

1) పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆహ్వానించుచున్నారు.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ ఇ.ఎమ్.డి. వివరములు మరియు దస్తావేజులను వెబ్‌పోర్టల్ : https://www.bankeauctions.com ద్వారా సమర్పించాలి. (https://www.bankeauctions.com లో పేరు నమోదు చేసుకోవడం ద్వారా వినియోగదారుడు ఐడి & పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐ.డి & పాస్‌వర్డ్. ఇ.ఎమ్.డి. ఈ క్రింది ఖాతాలో NEFT / RTGS ద్వారా చెల్లించబడును. ఖాతా నెం. 57500000904261, ఖాతా పేరు : DFSO ట్రాన్సిటరీ ఖాతా, లబ్ధిదారుని పేరు : హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్, IFSC CODE: HDFC0000240 లేదా HDFC కి అనుకూలంగా డ్రా చేయబడిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఖాతా నెం.57500000904261 పైన పట్టికలో పేర్కొన్న తేదీలలో లేదా అంతకంటే ముందు సా॥ 04.00 గం॥లలోగా చెల్లు ఇ.ఎమ్.డి.మొత్తం అంగీకరించబడునని దయచేసి గమనించగలరు.
3) అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తి పై బ్యాంకుల రికార్డు ప్రకారం ఆస్తి పన్నులు, సొసైటీ బకాయిలు మొదలైన చట్టబద్ధమైన బకాయిలకు ఎటువంటి భారం లేదు. ప్రస్తుతం / గత / భవిష్యత్తులో బకాయి ఉన్న చట్టబద్ధమైన బకాయిలు / భారాలు / పన్ను బకాయిలు / విద్యుత్/ బకాయిలు / ఆస్తి పన్ను ఏదైనా ఉన్నచో వాటికి బ్యాంక్ బాధ్యత వహించదు. ఉద్దేశించిన బిడ్డర్లు యొక్క భారాలు, ఆస్తి / ఐటెమ్‌ల టైటిల్ & తమకు తాము తనిఖీ చేసుకోవడం & సంతృప్తి చెందడం గురించి వారి స్వంత విచారణ చేయాలి. పైన పేర్కొన్న తేదీ మరియు సమయములలో ఖచ్చితంగా ఆస్తిని తనిఖీ చేయవచ్చును.
4) ఇ.ఎమ్.డి. ని డిపాజిట్ చేసిన మరియు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ని రూపొందించడంలో డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో ఇ-బిడ్డింగ్ ప్రాసెస్‌పై శిక్షణ ఇవ్వడంలో సహాయం అవసరమైతే ఉద్దేశించిన బిడ్డర్లు మా సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 India Pvt Ltd., చిరునామా : ప్లాట్ నెం.301, గల్ఫ్ పెట్రో కెమ్ భవనం, ఉద్యోగ్ విహార్, ఫేస్-2, గుర్గావ్. హెల్ప్‌లైన్ నెం.0124-4302020/21/22/23/24, శ్రీ ధరణి కృష్ణ, మొబైల్ నెం.99481 82222, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com మరియు ఏదైనా ఆస్తి సంబంధిత సమాచారం కొరకు కార్యాలయ పనిదినములలో (ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల వరకు) పైన పేర్కొన్న విధంగా అధీకృత అధికారిని సంప్రదించవచ్చును.
5) అత్యధిక బిడ్ హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్ ఆమోదానికి లోబడి ఉంటుంది. అధీకృత అధికారి స్వీకరించినవన్నీ లేదా ఏవైనా ఆఫర్‌లు / బిడ్‌లను అంగీకరించే / తిరస్కరించే హక్కును కలిగి ఉంటాడు లేదా ఎలాంటి కారణాలు చూపకుండా వేలం / విక్రయాన్ని రద్దు చేయవచ్చు. అతని నిర్ణయం అంతిమమైనది & కట్టుబడి ఉంటుంది.

గమనిక: తేది.07.12.2022 న ఇప్పటికే జారీ చేయబడిన రూల్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధన 8(6) జారీ చేసిన ప్రకటన

నియమ నిబంధనలు మరియు షరతుల కొరకు దయచేసి మా వెబ్‌సైట్ : www.hdfcbank.com and www.bankeauctions.com)

తేది : 11.01.2023, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు లిమిటెడ్